క్లుప్తంగా

విద్యా కిట్ల పంపిణీ



విద్యా కిట్లు పంపిణీ చేసిన దృశ్యం

పెనుగొండ: ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థినులు మహిళా శక్తిగా ఎదగాలని పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ అన్నారు. సోమవారం పెనుగొండలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరికీ విద్య నందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. విద్యతోనే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్తేరు క్వీనీ, రొక్కాల సురేష్ బాబు, బాలం కనకదుర్గ, వి.మంగ, గూడూరి దుర్గాభవానీ, వేండ్ర రాము, కటికిరెడ్డి నానాజీ, ఎంఈవో శ్రీరామకష్ణ పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



దంత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పెనుగొండ: మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీమవరం విష్ణు దంత వైద్యశాల సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం ఎస్ఆర్కే విల్లాలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.రామచంద్రరాజు, డాక్టర్ మేడపాటి మురళీ జోగిరెడ్డి, డాక్టర్ మేడపాటి షాలినీ రెడ్డి, డాక్టర్ కేఎస్ చైతన్య రామ్, డాక్టర్ కొమ్మిరెడ్డి ప్రియాంకలు, సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు, కార్యదర్శి షేక్ మస్తాన్, కోశాధికారి యల్లమర్తి నరసింహారావు, రీజియన్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, కర్రి నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంత ఎస్సై సీతారామయ్య మృతి



మెరువు సీతారామయ్య (86)

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు రూరల్ పంచాయతీ నాగరాజుపేటకు చెందిన విశ్రాంత ఎస్సై మెరువు సీతారామయ్య (86) సోమవారం వయోభారంతో మృతి చెందారు. ఆయన పాలకొల్లు, ఏలూరుతో పాటు ఉమ్మడి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో పని చేసి నిజాయితీగల అధికారిగా గుర్తింపు పొందారు. ఆయనకు ఇరువురు కుమారులు ఉన్నారు. సీతారామయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

మానవత నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పెనుగొండ: ఆచంట మండల మానవత శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొంది. అధ్యక్షుడిగా కుక్కల లీలా ప్రసాద్, కార్యదర్శిగా నిమ్మకాయల గంగారామ్, కోశాధికారిగా తమ్మినీడి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షుడిగా బొక్కా రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా మానేపల్లి వెంకటేశ్వరరావు, అంజూరి శ్రీనివాస్, షేక్ ముజబుల్ రెహమాన్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మానవత జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మూర్తి, సమన్వయ కర్త బుద్దిరాజు విద్యాసాగర్, నెక్కంటి శివన్నారాయణ, రీజనల్ కన్వీనర్ బాణాల శ్రీనివాస్, విస్తరణ కమిటీ కన్వీనర్ కోడూరి రాధా పుష్పావతి, కంచర్ల శివన్నారాయణ, సతీష్ కుమార్, బొక్కా రామకృష్ణ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 50 ఏళ్లకు పింఛన్ పథకం వర్తింపజేయాలని ఇఫ్టూ డివిజన్ ప్రధాన కార్యదర్శి మామిడి దానవరప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మోదుగ గుంట గ్రామంలో ఇఫ్టూ జనరల్‌బాడీ సమావేశం కే.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దానవరప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదం, వివాహ కానుక, బీవోసీ బోర్డు పథకాలను అమలు చేయాలన్నారు. ఉచిత ఇసుక సరఫరా చేయాలని, బిల్డింగ్ మెటీరియల్ ధరలు తగ్గించాలని, భవన నిర్మాణకార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. నిరుద్యోగ యువతకు పింఛన్ అమలు చేయాలన్నారు. కే.శ్రీనివాస్, పెదగాడి వీరబ్రహ్మం, కే.పోసేంద్రప్రసాద్, అంగర రాంబాబు, పెనుగుర్తి వీరబాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎల్.అగ్రహారం గ్రామంలోనూ భవన నిర్మాణ కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం దంగేటి నారాయణరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అతిసార వ్యాధి నివారణ పోస్టర్ ఆవిష్కరణ



అతిసార వ్యాధి నివారణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, డాక్టర్లు

డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్

పాలకొల్లు అర్బన్: అతిసార వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ అన్నారు. మండలంలోని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అతిసార వ్యాధి నివారణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1 నుంచి ఆగస్టు 30 వరకు అతిసార నివారణ వ్యాధిపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇంటింటికీ తిరిగి 5 ఏళ్ల లోపు చిన్నారులను సర్వే చేసి వారికి జింకు మాత్రలు అందజేయాలన్నారు. అలాగే చేతుల పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. కలుషితమైన నీరు తాగడం, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వంటి వాటి వలన అతిసార వ్యాధి ప్రబలుతుందన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని, ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకొని, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అయా గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా ప్రజలకు సరఫరా చేసే మంచి నీరు క్లోరినేషన్ చేసి, అవసరమైన చోట తక్షణం వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్ఎన్ పి.ఎలిజబెత్, డి.కమల, ఎస్కే అమలేశ్వరరావు, పీవీ స్వామి, జి.ఉదయచంద్ర, కె.సత్తిబాబు, కె.ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దయేరియాపై అవగాహన ర్యాలీ

మొగల్తూరు: డయేరియాను నివారించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ దినేష్, డాక్టర్ లక్ష్మీ పార్వతిలు కోరారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా సోమవారం మొగల్తూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జూలై 1 నుంచి ఆగష్టు 31 వరుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 2 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు గల ప్రతీ ఇంటిలో 2 ఓఆర్ఎస్ పాకెట్లు, 5 జింక్ మాత్రలు ఉంచుకోవాలన్నారు. గ్రామంలో ప్రతీ ఆరోగ్య కేంద్రంలోను, అంగన్‌వాడీ కేంద్రంలోను తమ సిబ్బంది విధుల్లో ఉంటారని, వారి వద్ద ఓఆర్ఎస్, జింక్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రతీ ఇంటికి వెళ్లి డయేరియా కేసులను గుర్తించి వైద్య చికత్స అందిస్తారన్నారు. డయేరియా ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమి కౌలు వేలం ద్వారా రూ.16.69 లక్షల ఆదాయం

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం గునుపూడిలో వేంచేసి యున్న పంచారామక్షేత్రం శ్రీసోమేశ్వర జనార్దనస్వామి వారి దేవస్థానానికి చెందిన 52.79 ఎకరాల వ్యవసాయ భూమి మూడేళ్ల కౌలు హక్కులకు సోమవారం ఆలయంలో టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించారు. దీనిలో అత్యధికంగా రూ.16,69,000 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ డి.కృష్ణంరాజు చెప్పారు. టెండర్ కమ్ బహిరంగ వేలం పాటను పీటీ గోవిందరావు పర్యవేక్షించారు.

6న మండల పరిషత్ సమావేశం

పాలకోడేరు: పాలకోడేరులో ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో టి.అనూహ్య సోమవారం చెప్పారు. ఎంపీపీ అధ్యక్షుడు భూపతిరాజు చంటిరాజు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



డాక్టర్ కోటేశ్వరరావుకు జ్ఞాపిక అందజేస్తున్న విద్యార్థులు



విద్యార్థులతో డాక్టర్ కేఆర్ రాజు

నరసాపురం: పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో సోమవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు మాదంశెట్టి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. శారీరక శ్రమ ద్వారా రోగాలు దరిచేరవన్నారు. ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తిలో గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

పెనుగొండ: డాక్టర్స్ డే వేడుకలను పెనుగొండలో ఘనంగా నిర్వహించారు. పెనుగొండ భాష్యం విద్యార్థులు వైద్యుల్ని కలిసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్స్ ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ ఎస్.వెంకట అప్పారావు విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ సేవలు వినియోగించుకోండి



బ్రాంచ్ పోస్టాఫీస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ సత్యనారాయణరాజు

నరసాపురం రూరల్: పోస్టాఫీస్ బ్రాంచ్ కార్యాలయం అందించే సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని భీమవరం సీనియర్ సూపరింటెండెంట్ ఎన్వీ సత్యనారాయణరాజు కోరారు. నరసాపురం మండలం యర్రంశెట్టివారిపాలెంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాంచ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం మాదిరిగా పోస్టాఫీస్ అంటే కేవలం ఉత్తరాలు బట్వాడా చేయడం కాదని, జాతీయ బ్యాంక్‌లు అందిస్తున్న సేవలన్నీ అందిస్తున్నాయన్నారు. మీ గ్రామంలో పోస్టాఫీస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మీ గ్రామ పెద్ద యర్రంశెట్టి బాబులు కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ సురేష్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎస్ఎస్వీ కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, ఎర్రంశెట్టి బాబులు, కుక్కల మీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

ఆర్డీవో అచ్యుత్ అంబరీష్



కార్యక్రమంలో సమస్యలు వింటున్న ఆర్డీవో అచ్యుత్ అంబరీష్



పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఆర్డీవో అంబరీష్

నరసాపురం: సమస్యలతో వచ్చిన వారికి నాణ్యమైన పరిష్కారం చూపాలని నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్డీవో తన చాంబర్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులు స్వీకరించారు. డివిజన్ నుంచి మొత్తం 19 ఫిర్యాదులు అందినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం మొక్కుబడిగా నిర్వహిస్తే సరిపోదని హెచ్చరించారు. ప్రతీ ఫిర్యాదును నిర్ణీతకాల వ్యవధిలో పరిష్కరించాలని చెప్పారు. దరఖాస్తులకు సంబంధించి ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దు

మొగల్తూరు: పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దని ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ సూచించారు. మొగల్తూరు పంచాయతీ సత్రవుపాలెంలో సోమవారం నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొగల్తూరు మండలంలోని 17 గ్రామాలకు 10,786 మందికి పింఛన్ల పంపిణీలో సచివాలయ సిబ్బందితో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొంటున్నారన్నారు. పింఛన్ల పంపిణీలో ఎటువంటి అవకతవకలు లేకుండా లబ్ధిదారులకు పింఛన్లు అందించి, వారి నుంచి రశీదు తీసుకోవాలన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే



పెనుగొండలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పితాని

పెనుగొండ: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ, వడలి, సిద్ధాంతం, దొంగరావిపాలెం గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. హామీ నెరవేర్చడం కోసం అప్పులు తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు నక్కా శ్యామలాసోనీ, కాసాని విజయలక్ష్మీ, చింతపల్లి గనిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆచంటలో

మండలంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎంపీపీ సూర్యకుమారి, జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు, వైస్ ఎంపీపీలు నాగరాజు, తాళం శ్రీను, సిర్రా బాలాజీ, బోడపాటి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర: మండల కేంద్రమైన పెనుమంట్ర, మాముదూరు, పాలమూరు, జుత్తిగ, గరువు గ్రామాలలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడారు. జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపీడీవో పద్మజ, తహసీల్దార్ లక్ష్మీ కల్యాణి, మండల టీడీపీ అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాసంశెట్టి కిరణ్, ఎంపీటీసీ చింతపల్లి మంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



తణుకులో రక్తదానం చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

తణుకు టౌన్: రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరూ ప్రాణదాతలు కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం ఈ రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను జిల్లా రోటరీ గవర్నర్ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తణుకులోని డాక్టర్ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్‌క్రాస్ భవన్‌లో తణుకు రోటరీ క్లబ్‌కు చెందిన 35 మంది రక్తదానం చేసినట్లు తణుకు రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఆనందం మస్తాన్‌రావు (బాబి) తెలిపారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు మస్తాన్‌రావు (బాబి), కార్యదర్శి కఠారి సిద్ధార్థ, మాజీ అధ్యక్షుడు జీ సుధాకర్, సభ్యులు గమిని రవికృష్ణ, తదితరులు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈకాకార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కారుమంచి యోహాను, రోటరీ సభ్యులు గమిని రాంబాబు, డాక్టర్ వీ వెంకటరాజు, వంగూరి హనుమంతరావు, బసవ రామకృష్ణ, అక్కిన కాశీవిశ్వనాథం, కేటీవీ రెడ్డి, ఎం వెంకటేశ్వరరావు, రెడ్డి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణపై అవగాహన



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్యామల

భీమవరం(ప్రకాశం చౌక్): శాస్త్రీయ పద్ధతిలో ఘన వ్యర్థాల నిర్వహణ, మురికి వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం.శ్యామల సిబ్బందికి అవగాహన కల్పించారు. రానున్న ఆరు నెలల కాలంలో పురపాలక సంఘ పరిధిలోని నూరుశాతం వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌కు చేరకుండా సమీప ప్రాంతాలలోనే శాస్త్రీయ పద్ధతులలో కంపోస్టింగ్ చేసే విధానాలపై చర్చించారు. ముందుగా డంపింగ్ యార్డ్‌కు చేరుకుని అక్కడ జరుగుతున్న డంపింగ్ విధానాలను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లోని వ్యర్థాలను అక్కడే ప్రాసెస్ చేయడానికి అనువైన పద్ధతులను పరిశీలించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.శ్రీవిద్య, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పాల్గొన్నారు.

లయన్స్ సేవలు మరువలేనివి

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్ సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నా రు. స్థానిక బుద్ధాల కన్వెన్షన్ హాల్‌లో సోమ వారం తాడేపల్లిగూడెం డైమండ్స్ నూతన కమి టీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా నూతన గవర్నర్ కాకరాల వేణుబాబు ముఖ్యఅతిథిగా హాజరైయారు. మొదటి గవర్నర్ ఎన్వీవీఎస్ పాపారావు నాయుడు క్లబ్ సభ్యులతో ప్రమాణం చేయించారు. రెండోవ గవర్నర్ డాక్టర్ డి.సుబ్బారావు నూతన సభ్యులకు విధులు తెలియజేశారు. పిన్స్ అందజేశారు. క్లబ్ సేవలను విస్తృతం చేస్తామన్నారు. నూతన సభ్యత్వాలు సేకరించేందుకు నిర్ణయించారు.

జవహర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



జవహర్ రాజును సత్కరిస్తున్న ఫ్యాప్టో చైర్మన్ సాయి శ్రీనివాస్

పెనుగొండ: విధి నిర్వహణలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి భూపతిరాజు జవహర్ లాల్‌రాజు అని ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ ఎల్.సాయి శ్రీనివాస్ అన్నారు. జవహర్‌ను యువ ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జవహర్ రాజు పదవీ విరమణ సందర్భంగా పెనుగొండలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సత్కరించారు. ఎస్టీయూ సంఘం ద్వారా ఉపాధ్యాయులకు అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఎస్వీకేపీ విద్యా సంస్థ పాలకవర్గ సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు, విశ్రాంత డీఈవో ఆర్‌వీ.రమణ, కేవీ రామచంద్రరావు, పెనుమంట్ర, పెనుగొండ జడ్పీటీసీలు కర్రి గౌరీ సుభాషిణి, పోదూరి గోవర్ధన పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి శ్రీహర్ష అన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని వెంకట్రామన్నగూడెం గ్రామంలో దోమలు పుట్టకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ దోమల ద్వారా డెంగ్యూ వ్యాపిస్తుందన్నారు. తీవ్ర జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, వికారం, చర్మంపై దద్దుర్లు రావడం, అలసట వంటివి డెంగ్యూ వ్యాధి లక్షణాలుగా పేర్కొన్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దోమ తెరలు వినియోగించుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు మార్గమని, ప్రతి ఒక్కరి సమష్టి భాగస్వామ్యంతో డయేరియా వంటి వ్యాధులను అరికట్టవచ్చని తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ హెల్త్ అధికారి వై.వి.లక్ష్మణరావు పేర్కొన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రం వీకర్స్ కాలనీ, యాగర్లపల్లి, కడకట్ల, బీబీ సెంటర్ జంక్షన్ వైద్యాధికారులు డాక్టర్ శ్రావ్య, డాక్టర్ అనూష అధ్యక్షతన సమావేశం జరిగింది. వై.వి.లక్ష్మణరావు మాట్లాడుతూ డెంగ్యూ నివారణ మాసోత్సవాలు ఈ నెల 31 వరకు జరుగుతాయని, ప్రతి సచివాలయంలో డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

యువకుడిపై దాడి కేసులో డీఎస్పీ విచారణ



కొమరవరంలో విచారణ చేస్తున్న డీఎస్పీ మూర్తి

తణుకు: తణుకు మండలం కొమరవరం గ్రామంలో ఇటీవల యువకుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచిన ఘటనపై తాడేపల్లిగూడెం డీఎస్పీ డీఎస్ఆర్ ఎఎస్ఎన్ మూర్తి సోమవారం విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన మేడే రామూర్తి బైక్‌పై వెళుతుండగా అదేగ్రామానికి చెందిన ముత్యాల సుబ్బారా వు, ముత్యాల సాయిలు గత నెల 26న దారి కాచి అడ్డగించి తీవ్రంగా గాయపర్చారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రామ్మూర్తి తణుకులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తణుకు రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్ నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకేసు నమోదు చేయగా డీఎస్పీ మూర్తి విచారణ చేపట్టారు. ఈ మేరకు సోమవారం సంఘటన జరిగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించి స్థానికులనుంచి వివరాలను అడిగితెలుసుకున్నారు. యువకుడిపై దాడి చేసిన నింధితులను త్వరలోనే అరెస్ట్‌చేసి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ మూర్తి వెల్లడించారు. ఆయన వెంట తణుకు రూరల్ సీఐ జీవీవీ నాగేశ్వరరావు, ఎస్ఐ కె.చంద్రశేఖర్, ఏఎస్ఐ అంజిబాబు, సిబ్బంది ఉన్నారు.

బకాయిల వసూళ్లలో కాళ్లకూరు సొసైటీ ముందంజ

కాళ్ల: కాళ్లకూరు సొసైటీ పరిధిలో 2023–24 సంవత్సరానికి సంబంధించి రైతుల నుంచి రావాల్సిన బకాయిలను నూటికి నూరుశాతం వసూలు చేసినట్లు కాళ్లకూరు సొసైటీ ఇన్‌చార్జి వర్జిని, సొసైటీ సీఈఓ ఇబ్బ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో సంఘ సభ్యుల నుంచి రావాల్సిన మొత్తం సుమారు రూ.18,80,58,000 వసూలు చేసినట్లు తెలిపారు. గత 28 ఏళ్లగా జిల్లాలో సహకార సంఘాల పరిధిలో బకాయిలు నూరు శాతం రికవరీ చేసి ఆదర్శ సంఘంగా నిలిచిందన్నారు. దీనికి సహకరించిన జిల్లా సహకార సంఘ సిబ్బందికి, రైతులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

మంచినీటి సరఫరా మెరుగుకు చర్యలు



చినకాపవరంలో కొత్త మోటార్‌ను బిగిస్తున్న సిబ్బంది

ఆకివీడు: చినకాపవరంలో మంచినీటి సరఫరా వ్యవస్థను మరింత అభివృద్ధి చేసేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పంప్ హౌస్ వద్ద నుంచి కుళాయిల ద్వారా మంచినీటిని సరఫరా చేసేందుకు కొత్త విద్యుత్ మోటార్‌ను యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేసింది. సోమవారం పంప్‌హౌస్ వద్ద మోటారు ఏర్పాటు పనుల్ని సర్పంచ్ నాతిరెడ్డి విజయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.70 వేల వ్యయంతో విద్యుత్ మోటార్‌ను కొనుగోలు చేశామన్నారు. మంచినీటి చెరువు నుంచి పంప్‌హౌస్ వరకు పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. సుమారు 60 అడుగుల పైప్‌లైన్‌ను నిర్మించి, చెరువు నుంచి నేరుగా ఫిల్టర్ బెడ్‌లలోకి నీటిని నింపి, ఫిల్టర్ చేసి, రక్షిత మంచినీటి ట్యాంక్ ద్వారా కుళాయిలకు సరఫరా చేస్తామని చెప్పారు. ఆయా పనుల్ని గ్రామ కార్యదర్శి ఆనంద భూషణం పర్యవేక్షించారు.